ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్‌డీఏ),

కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,

అమరావతి- 522237.

పత్రికా ప్రకటన

తేదీ: 02.12.2025

**హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ పనుల వద్ద కార్మికులకు శిక్షణ కార్యక్రమం**

ప్రజారాజధాని అమరావతిలో APCRDA ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హెచ్‌ఓడీ టవర్ల 1 & 2 ప్రాజెక్ట్‌లో "వర్క్ అట్ హైట్, ఫాల్ ఫ్రమ్ హైట్ రెస్క్యూ ఆపరేషన్ & స్కాఫోల్డింగ్ సేఫ్టీ ట్రైనింగ్ మరియు మాక్ డ్రిల్"(WORK AT HEIGHT, FALL FROM HEIGHT RESCUE OPERATION & SCAFFOLDING TRAINING and Mock Drill)ను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్‌డీఏ) విజయవంతంగా నిర్వహించింది. భవన నిర్మాణ పనులలో భాగంగా అత్యంత ఎత్తులో నిర్వహించే నిర్మాణ కార్యక్రమాలలో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, కార్మికులలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని ప్రముఖ భద్రతా సంస్థ అయిన కరం సేఫ్టీ(M/s. Karam Safety) సహకారంతో, హెచ్‌ఓడీ టవర్లు 1 & 2 నిర్మాణ కాంట్రాక్టర్ షాపూర్‌జి & పల్లోంజి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరంజాల మీద ఎత్తులో పనులు చేసే సందర్భాలలో అనుసరించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే పద్ధతులపై కార్మికులకు శిక్షణ నిర్వహించారు.

**శిక్షణలో భాగంగా అవగాహన కల్పించిన ప్రధాన అంశాలు:**

ఈ శిక్షణ కార్యక్రమంలో పూర్తి బాడీ హార్నెస్‌ల వినియోగం, సురక్షిత రెస్క్యూ పద్ధతులు, రెస్క్యూ పరికరాల వినియోగం, ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, నివారించడం, అలాగే ఎత్తు నుంచి ప్రమాదవశాత్తు పడిపోయిన సందర్భాలలో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ప్రాక్టికల్ డెమో సెషన్లు నిర్వహించబడ్డాయి. కార్మికులు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది ఈ యొక్క ప్రత్యక్ష మాక్ డ్రిల్‌లో పాల్గొని అత్యవసర పరిస్థితులలో వేగంగా, సమర్థవంతంగా స్పందించే విధానాలను నేర్చుకున్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీ సిఆర్‌డీఏ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, సిఆర్‌డీఏ సీనియర్ ఓహెచ్‌ఎస్ అధికారి గుడివాడ గోపీకృష్ణ, సీనియర్ లేబర్ & ఓహెచ్‌ఎస్ మేనేజర్లు బోయ శ్రీధర్ రెడ్డి, పీజీఎంసీ ప్రతినిధులు, కాంట్రాక్టర్ సిబ్బంది, కార్మిక బృందం పాల్గొని కార్యక్రమం సాఫీగా సాగేలా సమన్వయం చేశారు.

**<u>కార్మికుల భద్రతా సంస్కృతిపై ఏపీ సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళిక:</u>**

రాజధాని అమరావతి నిర్మాణ కార్యకలాపాలలోని దృఢమైన భద్రతా సంస్కృతి నెలకొల్పడంలో ఏపీ సీఆర్‌డీఏ తీసుకుంటున్న కృషికి ఈ కార్యక్రమం నిదర్శనం. ఈ శిక్షణా కార్యక్రమంతో కార్మికులు, సూపర్‌వైజర్లు, సైట్ సిబ్బంది ఎత్తు సంబంధిత ప్రమాదాలను నివారించడానికి కావలసిన జ్ఞానం, నైపుణ్యాలను పొందారు. నిర్మాణ రంగంలో అత్యుత్తమ వృత్తి ఆరోగ్య, భద్రతా ప్రమాణాలను అమలు చేయడంలో ఏపీసీఆర్‌డీఏ కట్టుబడి ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ఎప్పటికప్పుడూ నిర్వహిస్తూ, కార్మికుల భద్రత, నియమావళి అమలు చేయడం, సురక్షిత నిర్మాణ పద్ధతులను మరింత బలోపేతం చేయనుంది.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సీఆర్‌డీఏ.**

ఈనాడు
epaper.eenadu.net

# పని ప్రదేశంలో ప్రమాణాలు తప్పనిసరి



పరికరాల పనితీరును కార్మికులకు వివరిస్తున్న నిపుణులు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అమరావతిలో శాశ్వత సచివాలయం ఐకానిక్ టవర్స్ 1,2 ప్రాజెక్ట్ నిర్మాణ పనుల వద్ద మంగళవారం సీఆర్డీఏ ఆధ్వర్యంలో కార్మికులకు భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. భవన నిర్మాణాల్లో అత్యంత ఎత్తైన ప్రాంతంలో పని చేసే సమయంలో కార్మికులు పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై నిపుణులు కార్మికులకు శిక్షణ ఇచ్చారు. కరం సేఫ్టీ సహకారంతో హెచ్‌వోడీ టవర్స్ 1,2 నిర్మాణాలను చేపట్టిన గుత్తేదారు సంస్థ షాపూర్‌జీ పల్లోంజీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సీఆర్డీఏ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, సీనియర్ ఓహెచ్ఎస్ అధికారి గుడివాడ గోపీ కృష్ణ, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

Date : 03/12/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :

సాక్షి

# హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ కార్మికులకు శిక్షణ

**తాడికొండ:** రాజధాని అమరావతిలో ఏపీ సీఆర్డీయే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హెచ్‌వోడీ టవర్ల–1, 2 ప్రాజెక్ట్‌లో 'వర్క్ అట్ హైట్, ఫాల్ ఫ్రమ్ హైట్ రెస్క్యూ ఆపరేషన్–స్కాఫోల్డింగ్ సేఫ్టీ ట్రైనింగ్.. మాక్ డ్రిల్‌ను ఏపీ సీఆర్డీయే విజయవంతంగా నిర్వహించింది. భవన నిర్మాణ పనులలో భాగంగా అత్యంత ఎత్తులో నిర్వహించే నిర్మాణ కార్యక్రమాలలో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, కార్మికులలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని ప్రముఖ భద్రతా సంస్థ అయిన కరం సేఫ్టీ సహకారంతో, హెచ్‌వోడీ టవర్లు 1, 2 నిర్మాణ కాంట్రాక్టర్ షాపూర్‌జీ–పల్లోంజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక ఎత్తులో పనులు చేసే సందర్భాలలో అనుసరించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే పద్ధతులపై కార్మికులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ సీఆర్డీయే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, సీఆర్డీయే సీనియర్ ఓహెచ్ఎస్ అధికారి గుడివాడ గోపీకృష్ణ, సీనియర్ లేబర్–ఓహెచ్ఎస్ మేనేజర్లు బోయ శ్రీధర్ రెడ్డి, పీజీఎంసీ ప్రతినిధులు, కాంట్రాక్టర్ సిబ్బంది, కార్మిక బృందం పాల్గొన్నారు.



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న సేఫ్టీ ట్రైనింగ్ అధికారులు